RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
నవంబర్ : 16 గురువారం సంపుటి : 27 సంచిక : 254



2లో

## టీడీపీ జనసేన నాయకుల సమావేశం

# అవినీతి అరాచకాలకు కేరాఫ్ అడ్రస్ వైసిపి

- మాజీ ఎమ్మెల్యే కందుల



మార్కాపురం: రాష్ట్రంలో అవినీతి, అరాచక శక్తులు రాజ్యమేలుతున్నాయని, అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా వైసిపి ప్రభుత్వం ఉందని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. బుధవారం బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం మార్కాపురం పట్టణంలోని 2లో

# నెల రోజుల్లో బకింగ్ హామ్ కెనాల్ బ్రిడ్జి పనులు పూర్తి చేస్తాం

- ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి



2లో

అగ్ని న్యూస్, ఒంగోలు: కొత్తపట్నం నుంచి పల్లెపాలెం వరకు దెబ్బతిన్న రహదారితోపాటు బకింగ్ హామ్ కెనాల్ బ్రిడ్జి అసంపూర్తి పనులను నెలరోజుల్లో పూర్తి చేయించేలా అన్ని చర్యలు తీసుకుంటామని ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. ఒంగోలు -కొత్తపట్నం రోడ్డులో కొత్తపట్నంనుంచి కె.పల్లెపాలెం వరకు రోడ్డు నిర్మాణానికి మంజూరైన 2.75 కోట్లతో చేపట్టనున్న నిర్మాణపనులకు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి, బుధవారం శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. శంకుస్థాపన తో ఆగిపోకుండా వెంటనే పనులుచేపట్టి త్వరితగతిన రోడ్డు నిర్మాణం చేస్తామని బాలినేని అన్నారు. బకింగ్ హామ్ కెనాల్ బ్రిడ్జి నిర్మాణాన్ని 80 శాంతం పనులు మాజీ ఎమ్మెల్యే చేశానని చెబుతున్నాడని,వాస్తవానికి అధికారుల నివేదిక ప్రకారం కేవలం 44 శాతం పనులు మత్రమే చేయగలిగారన్నారు. దీనికోసం 8 కోట్లు ఖర్చుచేస్తే...నేనే ఇప్పుడు ఎమ్మేల్యే అయిన తరువాత 9కోట్ల రూపాయల పనులు చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన పని 2018 నాటికే పూర్తిచేయాల్సి ఉండగా,అప్పట్లో సక్రమంగా చేయకపోవడం వల్లనే కేంద్రం నిధులు నిలుపుదల చేసిందన్నారు. దానికి నిధులు ఇప్పించేందుకు సి.ఎం.తో మాట్లాడుతున్నానని బాలినేని తెలిపారు. వాహనాలు వెళ్ళే విధంగా తన సొంత నిధులు 40లక్షలు ఖరీదు చేసే మెటీరియల్, కాంట్రాక్టర్‌కు ఇప్పించి పనులుచేస్తే నేనుడబ్బులు తీసుకొన్నానని దుర్మార్గంగా మాట్లాడటం

## మిర్చి చెట్టు కు వేప కాయలు



అగ్ని న్యూస్, ఒంగోలు: జిల్లా లోని కనిగిరి సమీపంలో ఉన్న అలవలపాడు లో వింత చోటు చేసుకుంది. ఒక రైతు పెరట్లో మొలకెత్తిన మిరప చెట్టు కు వేప కాయలు కాయడం ఆశ్చర్యం కలిగించే విషయం. ఈ వింత మొక్క ను చూసేందుకు జనం గుమిగూడుతున్నారు.

## అవి హెడ్రియన్ కాలం నాటి బంగారు నాణేలు



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: యర్రగొండపాలెం సమీపంలో ఉన్న నల్లమల అడవుల్లో లభించిన బంగారు నాణాల గురించి చరిత్ర పరిశోధకులు తురిమెళ్ల శ్రీనివాస ప్రసాద్ స్పందించారు. ఇవి నీరో చక్రవర్తి హెడ్రియన్ కాలము నాటివి అనిఅన్నారు. టాకాలు వేసిన నాలుగు నాణేలు ఆభరణాలుగా (డాలర్స్ )గా అప్పటి వారు ధరించారని పేర్కొన్నారు. మిగిలిన నాణెం పైన గాటుపెట్టి భారతదేశంలో చలామణి లోకి తీసుకు వచ్చినట్లు 2లో

# టీడీపీ జనసేన నాయకుల సమావేశం

అగ్ని న్యూస్, మార్కాపురం : పట్టణంలోని సౌజన్య ఫంక్షన్ హాలు లో బుధవారం తెదేపా – జనసేన సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. భవిష్యత్తు లో జరిగే ఎన్నికలకు ఉమ్మడి కార్యాచరణ రూపొందించాలని సమావేశంలో నిర్ణయించారు. టీడీపీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి కందుల నారాయణరెడ్డి, జనసేన మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ ల నాయకత్వంలో ఇరు పార్టీల ముఖ్య నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆగడాలను అడ్డుకునేందుకు ఉమ్మడిగా పోరాటం చేసేందుకు సమావేశంలో చర్చించారు.

## నెల రోజుల్లో బకింగ్ హామ్ కెనాల్ బ్రిడ్జి పనులు పూర్తి చేస్తాం

సరికాదన్నారు. కొత్తపట్నంలో ఉన్న సమస్యల పరిష్కారానికి అధికారులతో ప్రజల సమక్షంలో ఈనెల 23న సమీక్షించనున్నట్లు తెలిపారు. గడప గడపకు కూడా అన్ని గ్రామాల్లో తిరిగి సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎం.పి.పి. లంక పోతు అంజిరెడ్డి, రోడ్డు భవనాల శాఖ ఎస్.ఈ. దేవానందం, ఈ.ఈ. గోపినాయక్, డి.ఈ అరుణకుమారి, జే.ఈ. శ్రీకాంత్, కాంట్రాక్టర్ షాహుల్ హమీద్,ఆర్యవైశ్య కార్పోరేషన్ ఛైర్మన్ కుప్పం ప్రసాద్, వ్యవసాయ సలహామండలి ఛైర్మెన్ ఆళ్ల రవీంద్రారెడ్డి, మద్దిపాడు ఎ.యం.సి. మాజీ ఛైర్మెన్ ఇనగంటి పిచ్చిరెడ్డి, వైసిపి నాయకులు గొర్రెపాటి శ్రీనివాసరావు, వాయల మోహనరావు, కాంతారెడ్డి, వెంకటేశ్వర్లు, బలగాని శ్రీనివాసరావు, వాయల సుమతి, సర్పంచ్లు, ఎం.పి.టి.సి. సభ్యులు, తహసీల్దార్ రమణారావు, ఈవోపిఆర్డి బాలచెన్నయ్య, పి.ఆర్.డి.ఈ. శివరామకృష్ణ, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## అవినీతి అరాచకాలకు కేరాఫ్ అడ్రస్ వైసిపి

26 వ వార్డులో జరిగింది. ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డి,వార్డులో ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరిస్తూ రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో భవిష్యత్తు గ్యారంటీ పథకాల గురించి వివరించారు. ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఎక్కడ చూసినా అవినీతి, అరాచకం దుర్మార్గపు పాలన నడుస్తుందని మార్కాపురంలో ఎవరి ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని ఈ దుర్మార్గపు పాలన పోవాలంటే వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తేవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి సత్యనారాయణ, పార్టీ నాయకులు కందుల రామిరెడ్డి, కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్, కనిగిరి బాల వెంకటరమణ, ఆలంపల్లి శ్రీనివాస్, సీతారామయ్య,ఖాన్, బాబు పాల్గొన్నారు.

## అవి హెడ్రియన్ కాలం నాటి బంగారు నాణేలు

పరిశోధనలలో తేలింది అన్నారు. శాతవాహనుల కాలంలో కృష్ణానది పరివాహక ప్రాంతాలు నౌకా వ్యాపారాలు విరివిగా జరిగాయి. ఇక్కడనుండి చింతపండు,సుగంధద్రవ్యాలు ఇతరదేశాలకు ఎక్కువగా ఎగుమతి జరిగాయి. ఆ సమయంలోవర్తకుల రాకపోకలలో ఈ నాణేలు ఇక్కడ పడిపోవడం లేదా,దొంగల బెడదతో జారవిడవటం జరిగి ఉంటుంది అని తెలిపారు. కాలానుగుణంగా నేటి కవి బయల్పడి ఉంటాయి.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

## నీలకంఠ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన గోవింద రెడ్డి



అగ్ని న్యూస్,అమరావతి: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక కార్యదర్శి ధనుంజయ రెడ్డి వద్ద ఓయస్డీ గా పనిచేస్తున్న నీలకంఠ రెడ్డి కి ఐఎఎస్ అధికారి హోదా లభించింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఓసి యూత్ అధ్యక్షుడు గోవింద రెడ్డి బుధవారం నీలకంఠ రెడ్డి ని కలిసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. భవిష్యత్తు లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

## ఎంపీపీ అభ్యర్థి కి బి.ఫారం అందచేసిన మంత్రి సురేష్



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం:నేడు జరగనున్న పుల్లలచెరువు ఎంపిపి ఎన్నిక సందర్భంగా ఎంపీటీసీ లతో మంత్రి సురేష్ సమావేశం నిర్వహించారు. యర్రగొండపాలెం లోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి సురేష్, ఎంపిటిసి సభ్యులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వైసీపీ తరపున ఎంపిపి అభ్యర్థిగా కందుల వెంకటయ్య ను ఎంపిక చేసి పార్టీ బి –ఫారం అందజేశారు. సభ్యులంతా పార్టీ నిబంధనలకు లోబడేలా విప్ జారీ చేసే అధికారాన్ని మల్లపాలెం ఎంపిటిసి లింగంగుంట్ల రాములు కు ఇస్తూ, రాష్ట్ర పార్టీ జనరల్ సెక్రటరీ లేళ్ళ అప్పిరెడ్డి నుంచి అందిన నకలును మంత్రి సురేష్, రాములుకు అందజేశారు. ఈ కార్యక్రమం లో మండల వైసీపీ కన్వీనర్ బి. వి సుబ్బారెడ్డి, మాజీ ఎంపిపి మోర్తాల సుబ్బారెడ్డి, ఎంద్రపల్లి స్వామి తదితరులు ఉన్నారు. కాగా మండలానికి చెందిన మాజీ పార్టీ అధ్యక్షుడు,మాజీ ఎఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఆయన అనుచరులు ఈసమావేశంలో పాల్గొనకపోవడం చర్చనీయాంశమైంది.

# జనసేనలో చేరిన బొందిలి కాశీరాంసింగ్



అగ్ని న్యూస్,మార్కాపురం : అల్లూరి పోలేరమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ బలహీన వర్గాల నాయకుడు బొందిలి కాశీరాం సింగ్ జనసేనపార్టీలో చేరారు.జనసేనపార్టీ, మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి ఇమ్మడి. కాశీనాథ్ జనసేనపార్టీ కార్యాలయంలో ఆయనకు జనసేన కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

# రాష్ట్రంలో కుల జనగణన హర్షించదగ్గ పరిణామం

- పియల్పీ యాదవ్



అగ్ని న్యూస్,మార్కాపురం: రాష్ట్రంలో కుల జనగణన హర్షించదగ్గ పరిణామమని బీసీ బ్రిలియంట్ కమ్యూనిటీ అసోసియేషన్ నాయకులు పియల్పీ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు.మనదేశంలో కుల జనగణన జరపాలన్న డిమాండ్ ను దశాబ్దాలుగా వినిపిస్తున్నా స్వాతంత్రం వచ్చిన తర్వాత ఇప్పటివరకు ఆ పని చేసి ఉండకపోవడం అత్యంత బాధాకరమని, ఇటీవల కాలంలో బీహార్ లో జరిగిన కార్యక్రమంలో విజయవంతమైన తర్వాత బీసీ జనాభా సుమారు 64 శాతం ఉందని బహిర్గత మైందన్నారు. ఆ తర్వాత అనేక రాష్ట్రాల ముఖ్యమంత్రులు కులజనగణన చేపట్టడం ద్వారా ప్రతి ఒక్క కులం యొక్క శాతం ఎంతో తేల్చే పనిలో పడ్డారని అన్నారు. అదే క్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా మన రాష్ట్రంలో కుల జనగణన చేపట్టడానికి పచ్చ జెండా ఊపడంతో ప్రస్తుతం ఆ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న పరిస్థితుల్లో అభినందన పూర్వకంగా మార్కాపురం బీసీ భవన్లో వివిధ కులాలకు చెందిన బీసీ మిత్రులు హాజరై తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ బ్రిలియంట్ కమ్యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి ఎల్ పి యాదవ్, రంగస్వామి గౌడ్, పురుషోత్తం, చక్రపాణి యాదవ్, దూదేకుల ఆదాం సాహెబ్, గొట్టిపాడియ రజక శ్రీను, నాగార్జున గౌడ్, మండ్ల శ్రీనివాస్, వాల్మీకి గజ్జ రమణ గౌడ్, రంగారావు గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్,రంగారావులు పాల్గొన్నారు. అనంతరం సమావేశంలో గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా బీసీ కార్తిక వనభోజనాలను నిర్వహించాలని తీర్మానించి ఈ నెల 19వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు బీసీ భవన్ లో సమావేశం నిర్వహించాలని కూడా పేర్కొన్నారు. గత సంవత్సరం నిర్వహించిన బీసీ కార్తిక వనభోజనాలు నింపిన స్ఫూర్తితో అనేకమంది బీసీ మిత్రులు త్వరలో నిర్వహించబోవు వనభోజనాలలో ఎక్కువ సంఖ్యలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.





# అన్ని దానాలలో అన్నదానం గొప్పది

అగ్ని న్యూస్,పొదిలి: అన్ని దానాలలో అన్నదానం గొప్పది అని ఫస్ట్ క్లాస్ కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి అన్నారు.బుధవారం పొదిలి శివాలయంలో ఫస్ట్ క్లాస్ కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి కుమార్తె సుస్మితరెడ్డి జన్మదిన సందర్భంగా కార్తీకమాసం మొదటి బుధవారం అయ్యప్ప మాలధారణ స్వాములతో పాటు సర్వదేవత మాలధారణ స్వాములకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయగా అన్నదానంలో భారీగా సర్వ దేవత మాలధారణ స్వాములు పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొని తమవంతు అన్నదానంలో సహకరిస్తామని ఫస్ట్ క్లాస్ కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి తెలిపారుఆ కలియుగ దేవ దేవుడు ఆ అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని కల్లం సుబ్బారెడ్డి కోరారు. ఈఅన్నదానం కార్యక్రమంలో ఉభయదాతలు కల్లం సుబ్బారెడ్డి ధర్మపత్ని నిర్మల, కుమారుడు.అఖిల్ రెడ్డి, అల్లుడు. ప్రదీప్ కుమార్ ధర్మపత్ని సుష్మితా రెడ్డి పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## పుస్తక పఠనం తోనే సామాజిక ప్రగతి సాధ్యం

**- విద్యావేత్త డా అన్నపురెడ్డి**



అగ్ని న్యూస్,మార్కాపురం: సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా ఆధునిక అవసరాలు మనల్ని కంప్యూటర్ల వైపుకు నడిపినా పుస్తక పఠనం విడనాదరాదని, ఒక మంచి పుస్తకం 100 మంది మంచి మిత్రులకు సమానం అని విద్యావేత్త డా అన్నపురెడ్డి వీరారెడ్డి అన్నారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా స్థానిక శాఖ గ్రంథాలయంలో బుధవారం ఉదయం శ్రీ సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. కప్పగంతుల మధుసూదన్ పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. తాళపత్ర గ్రంధాలు విజ్ఞాన సర్వస్వాలు పదకోశాలు కావ్యాలు పెద్దబాలశిక్ష వంటి అమూల్య గ్రంథాలను డా. కప్పగంతుల మధుసూదన్ పిల్లలకు పరిచయం చేశారు. గ్రంధా పాలకులు జీవి శివారెడ్డి అధ్యక్షతన జరిగిన వారోత్సవాల రెండో రోజు కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన 75 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన వ్యాసరచన పోటీల్లో జూనియర్స్ విభాగంవారు పుస్తక పఠన ప్రాముఖ్యత గురించి సీనియర్స్ విభాగం వారు మాదక ద్రవ్యాలు యువత అనే అంశం గురించి వ్యాసాలు రాశారు. సామాజిక సేవకురాలు కే విజయ లక్ష్మి,టీచర్స్‌కొల్లి సుబ్బారెడ్డి, షేక్ అమీనా పోటీలకు నిర్వాహకులుగా వ్యవహరించారు. ఈ నెల 20 వ తేదీ వరకు జరిగే వారోత్సవాలలో విద్యార్థులతో పాటుగా పుస్తక ప్రియులు, పట్టణ ప్రజలు, కవులు, సాహితీ వేత్తలు,విరివిగా పాల్గొనాలని కొత్త తరాలు గ్రందాలయాల బాట పట్టెందుకు ప్రేరణ నివ్వాలని గ్రంద పాలకులు జి వి శివారెడ్డి పిలుపునిచ్చారు.

పంతులు
మెస్
యన్.యస్.నగర్, మార్కాపురం
టి.శివకేశవ
9885934854, 6281798511

## జగనే ఎందుకు కావాలంటే..! - చైర్మన్ చిర్లంచర్ల




అగ్ని న్యూస్, మార్కాపురం: వచ్చే ఎన్నికల్లో మరోసారి జగన్మోహన్ రెడ్డి కి సిఎం గా అవకాశం ఇవ్వాలని మునిసిపల్ ఛైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ కోరారు. బుధవారం పట్టణంలోని 10వ సచివాలయం పరిధిలోని 16, 17వ వార్డ్ లలో జరిగిన వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమములో ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళి కృష్ణ పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ ప్రజలకు మరింతమంచి చేయడానికి మరోసారి వైఎస్ఆర్సీపీ అధికారం లోకి రావాలన్నారు.అందుకే వై ఏపీ నీడ్ జగన్ అనే కార్యక్రమము ద్వారా మరింత చేరువ కానున్నది మన ప్రభుత్వము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు ఇస్మాయిల్ ,కౌన్సిలర్లు హర్షితబాబి,ఫాతిమా షెక్ష ,ముస్లిం మైనర్టీ అధ్యక్షులు ఉస్మాన్, పియంసి చైర్మన్ కరిముల్ల, డీఈ సుభాని ముఖ్య నాయకులు పాల్గొన్నారు.అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు.పట్టణ పార్టీ అధ్యక్షుడు ఇస్మాయిల్ ఇంటి ఇంటికి తిరిగి ప్రజల అభిప్రాయ సేకరణ చేశారు.

## కౌలు రైతులకు రుణాలు ఇవ్వాలి - ఏఓ బుజ్జి బాయి



అగ్ని న్యూస్, పెద్దారవీడు: మండలంలోని బద్వీడు చెర్లోపల్లి, మద్దలకట్ట, సానికరం గ్రామాలను బుధవారం మండల వ్యవసాయ అధికారి బుజ్జి బాయి సందర్శించారు. మండలంలో ఉన్న రైతులందరూ కౌలు రైతులు 727 మంది రైతులు కౌలు దారుల లబ్ధి పొంది ఉండాలని అయితే ఈ కౌలుదారులందరికీ కూడా బ్యాంకులో లోన్స్ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశం ఇచ్చినట్లు ఆ బ్యాంక్ లో ఆ లిస్టులన్నీ కూడా సంబంధించిన సర్వీస్ బ్యాంకులకు వ్యవసాయ శాఖ అధికారి స్వయంగా వెళ్లి ఆ బ్యాంక్ మేనేజర్ తో మాట్లాడి వాళ్ళందరికీ లోన్ ఇవ్వాల్సిందిగా రైతు ల జాబితాను అందచేశారు. అంతే గాక పెద్దారవీడు మండలం గొబ్బురు గ్రామం నందు 40 శాతం సబ్సిడీలో 40 క్వింటాల శనగలు 70 మంది రైతులకు అందజేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.




# సంఘ సేవకులు బి యస్ నారాయణ రెడ్డికి అబ్దుల్ కలాం జీవిత సాఫల్య పురస్కారం



అగ్ని న్యూస్, గిద్దలూరు: ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్, సంఘ సేవకులు బి యస్ నారాయణరెడ్డి కి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవిత సాఫల్య పురస్కారం దక్కింది. తిరుపతి పట్టణంలోని బాలాజీ నగర్ రెండవ లైన్ లో ఉన్న ఆఫీసర్స్ సోషియల్ కల్చరల్ క్లబ్ భవనము నందు మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 92వ జయంతి ని పురస్కరించుకొని అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఫౌండర్ డాక్టర్ సరోజిని అమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అలాగే రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు సామాజిక కార్యకర్తలు,కవులు, కళాకారులు పోరాట యోధులకు అవార్డ్స్ ప్రకటించి సేవ చేసే ప్రతి ఒక్కరిని అభినందించాలనే సంకల్పంతో తిరుపతిలో ఈ కార్యక్రమం నిర్వహించామని వారికి డాక్టర్ అబ్దుల్ కలాం పేరు మీద అవార్డును ప్రశంసా పత్రం,శాలువాతో సత్కరించడం జరిగినదని డాక్టర్ సరోజినమ్మ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కందుల నరహరి, దశరథ రామిరెడ్డి, రాఘవరెడ్డి, రాస్ డైరెక్టర్ నాగరాజు నాయుడు, అంకమ నాయుడు, సిహెచ్ సుబ్బారెడ్డి, కండక్టర్ ప్రమీల, తదితర ప్రముఖులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు.ప్రముఖులు మాట్లాడుతూ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం భారతదేశానికి ఎప్పటికీ మరువలేని పేరు ప్రఖ్యాతులు భారతదేశం పేరు ప్రఖ్యాతులు ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజర్ ఫౌండర్ డాక్టర్ సరోజినమ్మ మాట్లాడుతూ అత్యంత విలువైనటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేయడంలో 54 సంవత్సరాల్లో కూడా ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ముందుండి నాది అని ముందుకెళ్లడం చాలా అభినందించదగ్గ విషయమన్నారు. అనాథ శవాలకు అంత్యక్రియలు, ఇతరత్రా వృద్ధులు ఇబ్బందులు పడుతున్న వారిని తన బాధ్యతగా ఆశ్రమాలలో చేర్పించడం, మంచి వ్యక్తుల ద్వార విద్యార్థిని, విద్యార్థులకు పుస్తకాల రూపంలో అందించడం లాంటి సేవా కార్యక్రమాలు చేయడం, అభినందించదగ్గ విషయమని కొనియాడారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి మాట్లాడుతూ నన్ను గుర్తించి నీతి నిజాయితీకి మారుపేరైన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం పేరు మీద అవార్డు ప్రకటించి నన్ను బాలాజీ భగవాన్ పాదాల చెంత సత్కరించడం మరిచిపోలేని విషయమని నేను అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అలాగే అవార్డు ప్రకటించి సత్కరించిన అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఫౌండర్ డాక్టర్ సరోజినమ్మ కి వ్యక్తిగతంగా నా తరపున ఆర్ట్ ఆఫ్ లివింగ్ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అబ్దుల్ కలాం పేరు మీద అవార్డ్స్ పొందిన పలు రకాల సామాజిక సేవా కార్యకర్తలకు ఏనుగు అంకమ నాయుడు భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ సమీరా డాక్టర్ శ్రీరామ్ అమర్నాథ్, భారతీయ జనతా పార్టీ ఓబిసి మహిళా మోర్చా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పద్మావతి భాయ్, అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ సభ్యులతో పాటు అవార్డ్స్ పొందిన పలు రకాల సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ఓట్ల నమోదులో అక్రమాలకు తావు లేకుండా చర్యలు - ఎమ్మార్వో రవీంద్రనాథ్ రెడ్డి



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: ఓట్ల నమోదులో అక్రమాలకు తావు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మార్వో రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం నందు మండల రెవెన్యూ అధికారి రవీంద్రనాథ్ రెడ్డి అధ్యక్షతన ఓటర్ వెరిఫికేషన్ పై అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం బుధవారం నిర్వహించారు. ఓటు నమోదులో ఎటువంటి అక్రమాలకు తావు లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మార్వో తెలిపారు.జీరో (0) ఇంటి నెంబర్ తో ఉన్న ఓట్లను వెరిఫికేషన్ చేసామని తెలిపారు. ఆన్లైన్ ద్వారా ఓటు నమోదు చేసుకోవడంలో అవగాహన లేక ఈ విధంగా ఓటు నమోదు చేసుకున్నారని తెలిపారు. వాటన్నింటినీ క్రమబద్ధీకరించామన్నారు. అలాగే డిసెంబర్ 6 వరకు ఓటు నమోదు కార్యక్రమం ఉంటుందని 18 సం. నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకునేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ, టిడిపి, జనసేన, కాంగ్రెస్, బిఎస్పీ, ఆప్, సిపిఐ, తదితర పార్టీల నాయకులు పాల్గొన్నారు.






Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)




# ప్రజా సంక్షేమ పాలకుడు జగన్మోహన్ రెడ్డి

అగ్ని న్యూస్, పెద్దారవీడు: పాదయాత్రలో ప్రజలుతెలిపిన కష్టాలకు అనుగుణంగా ఎన్నికల మేనిఫెస్టో రూపొందించి ఇచ్చిన మాట ప్రకారం నెరవేర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే చెల్లుతుందని మండల పార్టీ కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం దేవరాజు గట్టు సచివాలయం పరిధిలో జగనన్నే మళ్లీ సీఎం ఎందుకు కావాలన్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా గ్రామస్థాయిలో సచివాలయ వ్యవస్థకు నాంది పలికి ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలను వాలంటరీలచే అందిస్తూ అవ్వ తాత మోములో చిరునవ్వు, అక్క చెల్లెమ్మ లకు భరోసా, విద్యా కానుక చదువుకు పెద్దపీట ఇలా అన్ని వర్గాల వారికి మేలు చేకూరుస్తూ పరిపాలన సాగిస్తున్నజగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రి చేయాలని ప్రజలను కోరారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో రూ. 28,86,01,186ల లబ్ధి చేకూరిందని అన్నారు. వైసిపి పార్టీ జెండాను నాయకులు ఆవిష్కరించారు. ఇంటింటికి వెళ్లి చేకూరిన లబ్ధిని వివరించేందుకు రసీదు బుక్కులను వాలంట రీలకు అందించారు. కార్యక్రమంలో జడ్పిటిసి ఏరువా చలమారెడ్డి, ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య, మండల సచివాలయం కన్వీనర్



ఏరువ వెంకటేశ్వర్లు రెడ్డి, సర్పంచ్ లు వెన్న శివ కృష్ణ రెడ్డి,ఆదినారాయణ యాదవ్,వైసిపి నాయకులు నందిరెడ్డి రఘునాథరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, దండ రామకృష్ణారెడ్డి,మెట్టు భాస్కర్ రెడ్డి, మండల సోషల్ మీడియా కన్వీనర్ శౌంఠి నాగార్జున రెడ్డి, సోషల్ మీడియా కో కన్వీనర్ సయాధ్ ఖాజా పాల్గొన్నారు..

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)

# 21న సామాజిక సాధికారత బస్సు యాత్ర - ఎమ్మెల్యే బాలినేని

అగ్ని న్యూస్, ఒంగోలు: ఈనెల 21వ తేదీన ఒంగోలులో జరిగే సామాజిక సాధికార బస్సు యాత్రలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బాలినేని నివాసంలో ఒంగోలు నగర పార్టీ నాయకులు, కార్యకర్తలతో బాలినేని శ్రీనివాస్ రెడ్డి సామాజిక సాధికార బస్సు యాత్ర పై సమీక్ష సమావేశ నిర్వహించారు. నాయకులు కార్యకర్తలను ఉద్దేశించి బాలినేని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని వారికీ ఈ ప్రభుత్వంలో జరిగిన న్యాయం ప్రజలకు వివరించేందుకు సామాజిక సాధికార బస్సు యాత్ర రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈనెల 21వ తేదీన ఒంగోలు నగరంలో బస్సు యాత్ర జరుగుతుందని ఈ బస్సు యాత్రలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల చైర్మన్లు డైరెక్టర్లు , కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత,



ఉడా చైర్మన్ సింగరాజు మీనా కుమారి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సయ్యద్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గోలి తిరుపతిరావు, గంటా రాము, అయినాబత్తిన ఘనశ్యాం, సువర్ణ, డివిజన్ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు , వివిధ కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్లు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)